క్లుప్తంగా

రోడ్డు ప్రమాదంలో ఫొటోగ్రాఫర్ మృతి


కొలగాని సురేష్ బాబు (ఫైల్)

నరసరావుపేట టౌన్: రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఫొటోగ్రాఫర్ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్సాప్పాలెం గ్రామానికి చెందిన కొలగాని సురేష్ బాబు (36) నరసరావుపేట పట్టణంలో ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తుంటాడు. గత శుక్రవారం ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యంలోని సత్తెనపల్లి రోడ్డులోని స్టేడియం వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదానికి గురయ్యాడు. సంఘటనలో సురేష్ బాబుకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని సమీపంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వాటర్ టిప్పర్-కంటైనర్ ఢీ



చిలకలూరిపేటటౌన్: ఒంగోలు నుండి గుంటూరు వెళ్తున్న కంటైనర్ లారీ, హైవేపై మొక్కలకు నీళ్లు చల్లుతూ నిల్చున్న టిప్పర్‌ను వెనకనుంచి ఢీ కొంది. సేకరించిన వివరాల ప్రకారం... ఒంగోలు నుంచి గుంటూరు వైపు ప్రయాణిస్తున్న కంటైనర్ లారీ పట్టణంలోని పురుషోత్తమపట్నం బైపాస్‌పై రాగానే సెంట్రల్ డివైడర్‌పై మొక్కలకు నీళ్లచల్లుతున్న హైవేకు చెందిన టిప్పర్‌ను ప్రమాదవశాత్తు కంటైనర్ ఢీకొంది. ఉదయం 10.30 సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో టిప్పర్ ఏకంగా డివైడర్‌పైకి వెళ్లగా, కంటైనర్ లారీ ముందుభాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ నేపథ్యంలో కంటైనర్ వాహనం క్యాబిన్‌లోని డ్రైవర్ చిక్కుకుపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపకశాఖ అధికారులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. ఫైర్ ఆఫీసర్ కిరణ్‌కుమార్‌రెడ్డి సిబ్బంది క్యాబిన్‌ను బ్రేక్ చేసి డ్రైవర్‌ను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. అనంతరం డ్రైవర్ మురుగన్‌ను 108 వాహన సిబ్బంది ప్రాథమిక చికిత్సలు చేసి ఆస్పత్రికి తరలించారు.

సివిల్స్ విజేత అంబటి యామినికి సత్కారం



నరసరావుపేట: సివిల్స్‌లో ఐఆర్ఎస్‌కు ఎంపికైన అంబటి యామినీని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సత్కరించారు. బుధవారం టీడీపీ కార్యాలయంలో తన బంధువులతో కలిసి ఎమ్మెల్యే చదలవాడను కలిశారు. ఈ మేరకు ఆమెను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. అలాగే పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ విట్ కళాశాలకు చెందిన ఉపాధ్యాయులు, ఇంటర్ విద్యార్థులు మర్యాద పూర్వకంగా కలిసి ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఆల్ ఇండియా 26వ ర్యాంక్, 146, 463, 963, రాష్ట్రంలో రెండోస్థానం సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. అనంతరం స్థానిక గడియార స్తంభం వద్ద గల అంజుమన్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ కమిటీ సభ్యులుగా నియమితులైన మస్తాన్ షరీఫ్, మదీనా రసూల్. హాజీ కరీముల్లా, బుజ్జి కరీముల్లా, ఖాసీం పీరా, జనసేనకు చెందిన నాగుల్ మీరా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడను కలిశారు.

కట్నం కోసం వేధిస్తున్న భర్త పై కేసు నమోదు

నరసరావుపేటటౌన్: భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్త, అతని కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ ఎం.వి. చరణ్ బుధవారం తెలిపారు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హరికృష్ణనగర్‌కు చెందిన కొండ్రగుంట శ్రీలక్ష్మీకు సంతమాగులూరు మండలం అడవిపాలెం గ్రామానికి చెందిన అనిల్ కుమార్‌తో 2021లో వివాహం అయ్యింది. గత కొన్ని నెలలుగా భర్త, అత్త, ఆడపడుచు అదనపు కట్నం కోసం వేదిస్తున్నారు. విడాకుల కాగితాల మీద సంతకాలు పెట్టాలని బలవంతం చేస్తున్నట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పదిలంగా మెరిసి.. పెద్దలంతా మురిసి...

- సత్తా చాటిన నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ విద్యార్థులు
- అభినందించిన ఉపాధ్యాయ లోకం


ఏ.రేవతి (590)


షేక్ నూర్జహాన్ (584)


పిట్టల శ్రీలక్ష్మీ (584)


కామిశెట్టి లాస్య (581)


పి.వెంకటకల్యాణ్ (581)

నరసరావుపేట రూరల్: పది పరీక్ష ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 689 మంది విద్యార్థులు పరీక్షలకు హజరుకాగా 78.37 శాతంతో 540 మంది ఉత్తీర్ణత సాధించారు. బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష పలితాలలో లింగంగుంట్ల శంకరభారతీపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఏ.రేవతి 590 మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ పాఠశాల నుంచి 226 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 73.46 శాతం ఉత్తీర్ణులయ్యారు.. షేక్ నూర్జహాన్ 584 మార్కులు, కామిశెట్టి లోతలాస్య 581 మార్కులు,మక్కెన తేజస్విని 580 మార్కులను సాధించారు. 550కి పైగా మార్కులు 15మంది, 500కు పైగా మార్కులను 40 మంది సాధించారు. ఉప్పలపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని పిట్టల శ్రీలక్ష్మీ 584 మార్కులు, పి.వెంకట కల్యాణ్ 581 మార్కులు సాధించగా, ఈ పాఠశాల విద్యార్థులు 83.72 శాతం ఉత్తీర్ణులయ్యారు. కాకాని పాఠశాల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణులయ్యారు. కోటప్పకొండ పాఠశాల 92.24 శాతం, యల్లమంద పాఠశాల 90.76 శాతం, జొన్నలగడ్డ పాఠశాల 87.50 శాతం, పాలపాడు పాఠశాల 83.33 శాతం, ఇస్సప్పాలెం పాఠశాల 77.78శాతం ఉత్తీర్ణత సాధించాయి.

రొంపిచర్ల : మండలంలో బుధవారం విడుదలైన పదవతరగతి పరీక్ష ఫలితాలలో 90.23 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలో ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక ఏపీ మోడల్ స్కూల్, ఒక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో కలిపి మొత్తం 399 మంది విద్యార్థులు పదవతరగతి పరీక్షలు వ్రాయగా 360 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు. 39 మంది విద్యార్థులు ఫెయిల్ అయినారు. మండలంలో గోగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూరు శాతం ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో ఉండగా, రొంపిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 98.31 శాతం ఉత్తీర్ణత సాధించి ద్వితీయ స్థానంలో ఉంది. మండలంలో గోగులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వై. నిరాజిత్ కుమార్ 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి మండలంలో ప్రథమస్థానంలో నిలిచారు. అదే విధంగా మండలంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి ఎస్. జాహ్నవి 588 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో ఆర్. మోతీభాయి 586 మార్కులు, సంతగుడిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎస్. సాహితి 586 మార్కులు సాధించి తృతీయ స్థానాలలో నిలిచారు. వీరిని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు అభినందించారు. మండలంలో ఈ ఏడాది పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించటానికి కృషి చేసిన ఉపాధ్యాయులను, ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానములలో నిలిచిన విద్యార్థులను ఎంఈవో- 1 పి. హవేల, ఎంఈవో-2 డి. బ్రహ్మేశ్వరరావు, అభినందించారు.

నాదెండ్లలో...

నాదెండ్ల: చిరుమామిళ్ళ నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నూరు శాతం ఫలితాలతో సత్తా చాటింది. 2008లో పదో తరగతితో ప్రారంభమైన ఈ పాఠశాలలో ఇప్పటి వరకూ ఏడుసార్లు నూరుశాతం ఫలితాలు సాధించింది. ఈ ఏడాది 69 మంది విద్యార్థులకు గాను అందరూ ఉత్తీర్ణత సాధించారు. 591 మార్కులతో పి.విజయలక్ష్మి ప్రథమ స్థానంలో నిలవగా, 584 మార్కులతో షేక్ ఆసియా ద్వితీయ స్థానం, 583 మార్కులతో పి అనూష తృతీయస్థానంలో నిలిచారు. 55 మంది విద్యార్థులు 550కు పైగా మార్కులను సాధించారు. విద్యార్థులను, ఉపాధ్యాయ సిబ్బందిని పాఠశాల విద్యాదాత నడికట్టు రామిరెడ్డి అభినందించారు.

ఈపూరు 74.9 శాతం ఉత్తీర్ణిత

ఈపూరు (శావల్యాపురం): ఈపూరు మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలల నుంచి 415 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 311 మంది పాసైనట్లు ఎంఈవో అరవపల్లి రామతులసి బుధవారం తెలిపారు. ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి గోపాలుని నాగ సాయి తేజ (586) మార్కులు సాధించి ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు.74.9 శాతం విజయం సాధించినట్లు వెల్లడించారు.

నాదెండ్లలో 88 శాతం ఉత్తీర్ణత


పి అమూల్య (593)


పి విజయలక్ష్మీ (591)


షేక్ షహీరా (588)


ఎం జయశ్రీ (583)

నాదెండ్ల: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో సత్తా చాటారు. అన్ని పాఠశాలల నుంచి బాలికలు టాపర్లుగా నిలిచారు. మండలంలో 9 జిల్లా పరిషత్, నాదెండ్ల కేజీబీవీ, చిరుమామిళ్ళ ఏపీ మోడల్ పాఠశాలల్లో 634 మంది పరీక్షలు రాయగా 557 మంది (88 శాతం) ఉత్తీర్ణత సాధించారు. చిరుమామిళ్ళ కేజీబీవీ, నడికట్టు రామిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూరు శాతం ఫలితాలు సాధించారు.

చిరుమామిళ్ళ ఏపీ మోడ ల్ పాఠశాలలో 97 శాతం, తూబాడు జెడ్పీ హైస్కూలు 94 శాతం, అమీన్‌సాహెబ్‌పాలెం హైస్కూలు 95 శాతం, సంకురాత్రిపాడు 95 శాతం, సాతులూరు 87 శాతం, కనపర్రు 77 శాతం, నాదెండ్ల 79 శాతం, గణపవరం 74 శాతం, ఎండుగుంపాలెం 62 శాతం ఫలితాలు సాధించాయి. మండలంలో టాపర్లుగా తూబాడు జెడ్పీ హైస్కూలు విద్యార్థిని పి.అమూల్య (593 మార్కులు) చిరుమామిళ్ళ నడికట్టు రామిరెడ్డి జెడ్పీ హైస్కూలు పి.విజయలక్ష్మీ (591 మార్కులు) సాతులూరు జెడ్పీ హైస్కూలు విద్యార్థిని షేక్ షహనాజ్ (585 మార్కులు) సాధించారు. ప్రైవేటు పాఠశాలలైన నాదెండ్ల సాయి పబ్లిక్ స్కూలు 100 శాతం, సాతులూరు ఈతరం, బాలభారతి పాఠశాలల్లో 97 శాతం సాధించాయి. ఈతరం పాఠశాలకు చెందిన షేక్ షహీరా 588 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థిని ఎం .జయశ్రీ 583 మార్కులు సాధించింది.

శావల్యాపురం హైస్కూలు ప్రథమస్థానం

శావల్యాపురం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు ప్రధానోపాధ్యాయురాలు బొడ్డపాటి విజయలక్ష్మి బుధవారం తెలిపారు.

ఈసందర్భంగా మాట్లాడుతూ పద్మనాభుని జ్యోతిర్మయి (587) మార్కులు సాధించి మండలస్థాయిలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. లింగాల గాయత్రి (586), చెన్నంశెట్టి శివ నాగలక్ష్మి (584) మార్కులు సాధించి మండల స్థాయిలో బాలికల సత్తా చూపించినట్లు తెలిపారు. శావల్యాపురం జడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఏడుగురు ఫెయిల్ అయినట్లు తెలిపారు. 91 శాతం వచ్చిందన్నారు. శావల్యాపురం గ్రామానికి చెందిన పద్మనాభుని శోభన్‌బాబు-సరస్వతీ దంపతుల ఏకైక కుమార్తె జ్యోతిర్మయి 6వ తరగతి నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ ఉపాధ్యాయుల సూచనలకు అనుగుణంగా విద్యను అభ్యసించటం వలన మంచి ఫలితాలు సాధించినట్లు తెలిపారు.


పద్మనాభుని జ్యోతిర్మయికి మిఠాయి తినిపిస్తున్న తల్లిదండ్రులు

పేరెంట్ కమిటీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్ కుమార్, స్టాఫ్ సెక్రటరీ సీనియర్ ఆంగ్ల భోదకులు బెజవాడ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు కుమ్మరి శ్రీనివాసరాజు, భువనేశ్వరి, నిర్మల, అబ్దుల్లా, శ్రీకాంత్ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

యడ్లపాడులో...


బి.ఫణీంద్రసాయి 566


నక్కా మేఘన 565

యడ్లపాడు: పదో తరగతి పరీక్ష ఫలితాలు బుధవారం విద్యాశాఖ వెల్లడించింది. 2024-25 విద్యా సంవత్సరంలో వార్షిక పరీక్షలకు యడ్లపాడు మండలం పరిధిలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి 410 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 323 మంది ఉత్తీర్ణతను సాధించారు. దీంతో 78.78 శాతం ఉత్తీర్ణతను నమోదు చేసుకుంది. వీటిలో అత్యధిక ఉత్తీర్ణత వంకాయలపాడు జడ్పీ హైస్కూల్ 97 శాతం కాగా, అత్యల్పంగా యడ్లపాడు లూథరన్ హైస్కూల్ 33.33 శాతం ఉంది. మండలంలో 4 ప్రైవేటు స్కూల్స్ నుంచి 128 మంది పరీక్షలు రాయగా, 121 మంది ఉత్తీర్ణులై 94.53 శాతం నమోదు చేశాయి.

సర్కారు స్కూళ్లలో..

మండలం టాపర్లుగా కె జయలక్ష్మీ, బి ఫణీంద్ర సాయి (ఉన్నవ)..566/600 మార్కులు, నక్కా మేఘన (లింగారావుపాలెం).. 565 మార్కులు, బి యశస్వినీ, వి సంజన (లింగారావుపాలెం), ఆలూరి గీతాశ్రీలక్ష్మి (సొలస), టి జ్యోతిక(జగ్గాపురం).. 563/600 సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో నిలిచారు.

ప్రైవేటు స్కూళ్లలో టాపర్లు:

షేక్ అఖిల్ (577) నర్రా దేవిశ్రీ (571), అత్తోట శ్యాంప్రసాద్.. (569)

పాఠశాలల వారీగా...

వంకాయలపాడు జడ్పీ హైస్కూల్ 29 మంది పరీక్షలు రాయగా 28 మంది ఉత్తీర్ణతతో 97 శాతం నమోదు. లింగారావుపాలెం జడ్పీనుంచి 46 మందికి 43 మంది ఉత్తీర్ణతతో 93.5 శాతం, గ్గాపురం జడ్పీనుండి 26 మందికి 23 మంది ఉత్తీర్ణతతో 88.5 శాతం, సొలస జడ్పీ నుంచి 35 మందికి 30 మంది ఉత్తీర్ణతతో 87 శాతం, ఎడ్లపాడు జడ్పీ నుంచి 37 మందికి 29 మంది ఉత్తీర్ణతతో 78.3 శాతం, తిమ్మాపురం జడ్పీనుండి 27 మందికి 21 మంది ఉత్తీర్ణతతో 78 శాతం, బోయపాలెం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం నుంచి 63 మందికి 49 మంది ఉత్తీర్ణతతో 78 శాతం, సందెపూడి జడ్పీ నుండి 15 మందికి 11 మంది ఉత్తీర్ణతతో 73 శాతం, ఉన్నవ జడ్పీ నుంచి 103 మందికి 74 మంది ఉత్తీర్ణతతో 72 శాతం, కారుచోల జడ్పీ నుంచి 17 మందికి 11 మంది ఉత్తీర్ణతతో 65 శాతం, యడ్లపాడు లూథరన్ హైస్కూల్ 12 మందికి నలుగురు ఉత్తీర్ణతతో 33.33% నమోదు చేశారు.

మండలంలో వందశాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక పాఠశాల శ్రీసాయి చైతన్య మాత్రమే కావడం గమనార్హం. విద్యార్థులు ఉత్తమ మార్కులు, పాఠశాలల ఉత్తీర్ణత సాధించిన వారికి ఎంఈవో-1,2 ఎంవీ నాగరత్నం, ఎం.అరుణకుమారి, పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

శావల్యాపురంలో...


జ్యోతిర్మయి (587)


లింగాల గాయత్రి (586)


నాగలక్ష్మి (584)

శావల్యాపురం: పదో తరగతి పరీక్షల్లో బాలికల విజయఢంకా మోగించారు. మండలంలోని ఐదు జడ్పీ ఉన్నత పాఠశాలలు ఉండగా 250 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 224 మంది పాసై 89.6 శాతం విజయం సాధించినట్లు ఎంఈవో పుసులూరి లలితాకుమారి బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఏంఈవో మాట్లాడుతూ శావల్యాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 77 మంది పరీక్షలు రాయగా 7 మంది ఫెయిల్ కాగా మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నట్లు వెల్లడించారు. పద్మనాభుని జ్యోతిర్మయి (587) లింగాల గాయత్రి (586) చెన్నంశెట్టి నాగలక్ష్మి (584) మార్కులు సాధించినారు. మండలంలోని వేల్పూరులో 46 మందికి గాను 44 మంది పాసైనారు. కామేపల్లి నాగరోషిణి (584) మన్నం జాస్వంత్ సాయి కృష్ణ (577) మార్కులు సాధించారు. మండలంలోని పోట్లూరు నుంచి 46 మందికిగాను 42 మంది పాసైనారు. సొలస రూపశ్రీ (582) గడుపూడి ఫణీంద్ర (566) చల్లా మురళీకృష్ణ (559) వల్లూరి లాస్య (555) చందన (553) మణికంఠ (552) మార్కులు సాధించారు.మండలంలోని మతుకుమల్లిలో 40 మందికి గాను 37 మంది పాసైనారు. కారుమంచి గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాలలో 41 మందికిగాను 31 మంది పాసైనారు.

గీతమ్స్ విద్యార్థుల విజయభేరి


విద్యార్థినీ అభినందిస్తున్న యాజమాన్యం


విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవోల

వినుకొండ : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గీతమ్స్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన ఎన్. అంజన 600మార్కులకు గాను 594 మార్కులు, ఎం.గణేష్‌కుమార్‌రెడ్డి 589 మార్కులు, టి.హృదయలక్ష్మి 589 మార్కులు సాధించడం జరిగిందన్నారు. 580 మార్కులకు పైగా 10 మంది, 570 మార్కులకు పైగా 27 మంది, 550 మార్కులకు పైగా 57 మంది, 500 మార్కులకు పైగా 125 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు మెమొంటోలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినుకొండ: మండలంలో పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో మొత్తం 911 మంది విద్యార్థులు హాజరు కాగా 730మంది ఉత్తీర్ణులై 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు వి.చాతుర్య, జె.ఖతీజా 591, ఏపీ మోడల్ స్కూల్ చీకటీగలపాలెం విద్యార్థి టి.సాయిరామ్ 591 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ముగ్గురు విద్యార్థులను విద్యాశాఖ అధికారులు సయ్యద్ జఫ్రుల్లా, కె.పార్వతిలు ఎంఈవో కార్యాలయంలో అభినందించారు. ఏపీ మోడల్ స్కూల్ చీకటీగలపాలెం విద్యార్థి షేక్ ఎం.రసూల్ 589 మార్కులతో రెండవ స్థానం, నిర్మలా బాలికోన్నత పాఠశాల విద్యార్థినీ బి.లలిత 587మార్కులతో 3వ స్థానంలో నిలిచారు. ఏపీ అంబేద్కర్ గురుకుల పాఠశాల 94 శాతం, ఏపీ మోడల్ స్కూల్ 92శాతం, బీసీ వెల్ఫేర్ 90, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల 89శఋూతం, నిర్మలా పాఠశఋూల 87 శాతం, ఏపీ ట్రైబర్‌వెల్ఫేర్ 86 శాతం ఉర్దూ పాఠశాల 86 శాతం, జిల్లా పరిషత్ నడిగడ్డ 80 శాతం, లయోలా 75 శాతం, కేజీబీవీ 66, జిల్లా పరిషత్ పెదకంచర్ల 65 శాతం, నాగులవరం 61 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

సత్తా చాటిన గీతాంజలి విద్యార్థులు



వినుకొండ: పది ఫలితాల్లో గీతాంజలి విద్యార్థులు సత్తా చాటారు. బి.నికిల్ గణేష్‌రెడ్డి 595 మార్కులు సాధించి టౌన్ టాప్‌గా నిలవగా, వై.కీర్తి 594, జి. జస్విని, పి.గణేష్‌లు 593, వి.సాయివర్షిత, జి. పల్లవిలు 592, షేక్ హస్సర్ 591, వి.భవ్యశ్రీ, ఎస్.స్నేహిత శ్రీ, ఎస్. యశ్వంత్‌రెడ్డిలు 590 వంటి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో వినుకొండ ప్రతిభను చాటినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ టి.కృష్ణవేణి తెలిపారు. 590కి పైగా 10మంది విద్యార్థులు మార్కులు సాధించారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను డైరెక్టర్ వై.శేషగిరిరావు, కరస్పాండెంట్ వై.లక్ష్మణ్‌కిషోర్, ఉపాధ్యాయులు అభినందించారు.

నూజెండ్ల మండలంలో..


మండదపు దేవిశ్రీ(584)


ఎ.కాశీవిశ్వనాద్ (578)


టి.లక్ష్మీలావణ్య (572)

నూజెండ్ల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారు. కె.జి.బి.వి. పాఠశాల నుంచి 35 మంది విద్యార్థినులు హాజరవగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని యంఇఒ. రవిచంద్ర తెలిపారు.

మండల పరిధిలో 8 ప్రభుత్వ పాఠశాలల నుంచి 442 మంది విద్యార్థులు హాజరవగా 352 మంది ఉత్తీర్ణత పొంది 78.63 శాతం విజయశాతం నమోదు చేశారన్నారు. ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థిని యం.దేవిశ్రీ 584 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం సాదించగా, నూజెండ్ల జెడ్పీ పాఠశాల విద్యార్థి ఎ.కాశీ విశ్వనాథ్ 578 మార్కలతో రెండో స్థానం, పాత నాగిరెడ్డి పల్లె జెడ్పి పాఠశాల కు చెందిన టి.లావణ్య 572 మార్కులతో తృతీయ స్థానం పొందినట్లు రవిచంద్ర తెలిపారు.

వినుకొండలో..


వినుకొండలో విద్యార్థినులను అభినందిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయినీలు

వినుకొండ: జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఈ సంవత్సరం జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో మొత్తం విద్యార్థినులు 221 హాజరు కాగా ఉత్తీర్ణులైన వారు 196 మంది ఉత్తీర్ణత చెందగా 89 శాతం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థినులకు అభినందన సభ ఏర్పాటు చేసి 600 మార్కులకు 591 మార్కులుతో స్కూలు ఫస్ట్ వచ్చిన వి. చాతుర్య ను మరో విద్యార్థిని 600 గాను 591 మార్కులు జె. ఖతిజా, వీరిని ప్రధానోపాధ్యాయురాలు కె. నాగలక్ష్మి పాఠశాల ఉపాధ్యాయులు వీరిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి. శ్రీనివాసరావు మరియు ఎంఈఓ జఫ్రుల్లా అభినందించారు. విద్యార్థిని తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

గణపవరంలో ఆలయ జీర్ణోద్ధరణ పనులు ప్రారంభం



నాదెండ్ల: గణపవరం గ్రామంలో శతాబ్ద కాలం క్రితం నిర్మించిన అంకమ్మతల్లి ఆలయం శిథిలావస్థకు చేరటంతో గ్రామస్తులు జీర్ణోద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. సుమారు వందేళ్ళ క్రితం గ్రామంలో తడపర పోసి (స్మాల్‌పాక్స్) 150 మంది వరకూ మృత్యువాత పడ్డారు. అంకమ్మతల్లిని ప్రతిష్టిస్తే గ్రామం సుభీక్షంగా ఉంటుందని పండితులు చెప్పటంతో గ్రామస్తులు అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ప్రస్తుతం ఈ ఆలయం శిథిలావస్థకు చేరటంతో పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ఉదయం 7 గంటలకు ప్రత్తిపాడుకు చెందిన బృందావనం ఆదిత్య నరసింహాచార్యులు బృందం ఆధ్వర్యంలో విశ్వక్‌సేన పూజ, పుణ్యావాచనం, వాస్తుపూజ, వాస్తుహోమం, అభిషేకాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వలేటి నరసింహా రావు, మాదినేని చంద్రమౌళి దంపతులు పీటలపై కూర్చుని శాంతిహోమం నిర్వహించి అనంతరం పూర్ణాహుతి చేశారు. తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

టైరు పంక్చరైంది.. ట్రక్కు అదుపుతప్పింది!



యడ్లపాడు: టైర్ పంక్చర్ కావడంతో మామిడిలోడుతో వెళ్తున్న ట్రక్కు డివైడర్‌ను ఢీకొన్న సంఘటన మం డలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుంటూరు నుంచి దర్శికి వెళ్తున్న ట్రక్కు మండల కేంద్రమైన యడ్లపాడు ఉప్పవాగు పరిధిలో రాగానే వాహనం వెనుక టైర్ పంక్చర్ అయింది. వేగంగా ఉన్నందున ట్రక్కు అదుపు తప్పి రహదారి సెంట్రల్ డివైడర్‌ను ఢీకొంది. ప్రమాదంలో వాహనం ధ్వంసం కాగా, మామిడి కాయలు రోడ్డు, డివైడర్‌పై చెల్లాచెదురుగా పడ్డాయి. డ్రైవర్‌కు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఆ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఎస్ఐ టి.శివరామకృష్ణ సిబ్బందితో వెళ్లి వాహనాన్ని డివైడర్‌ను, కిందపడ్డ మామిడి కాయలను తీయించారు.